ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం

● సీసీ రోడ్డు పనుల ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్

కుమ్మరి బస్తీలో సీసీరోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్

అమీర్‌పేట్, జనవరి 31: అమీర్‌పేట్ డివిజన్ కుమ్మరిబస్తీలో తీవ్ర రూపం దాల్చిన డ్రైనేజీ సమస్య పరిష్కారానికి గత ప్రభుత్వ హయాంలో కొత్తగా డ్రైనేజీ వ్యవస్థను తీర్చిదిద్దారు. దీంతో అప్పటికే శిథిలావస్థకు చేరిన ఇక్కడి బస్తీ రోడ్ల పరిస్థితి మరింత దిగజారింది. గత ప్రభుత్వ హయాంలో బస్తీకి డ్రైనేజీతో పాటు సీసీరోడ్ల నిర్మాణాలకు కూడా నిధులు మంజూరయ్యాయి. డ్రైనేజీ నిర్మాణాలు పూర్తయిన కొద్ది రోజులకే సాధారణ ఎన్నికలు రావడంతో పనులు అటకెక్కాయి. ఎన్నికలు పూర్తయిన తరువాత ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అప్పటికే మంజూరైన నిధులన్నీ రద్దు కావడంతో బస్తీవాసుల పరిస్థితి మరింత దిజారింది. ఈ నేపథ్యంలో బస్తీవాసుల నుంచి వరుస విజ్ఞప్తుల మేరకు సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ ప్రభుత్వ నుంచి సీసీరోడ్ల నిర్మాణాలకు రూ.30లక్షల నిధులను సమకూర్చారు. ఈ మేరకు బస్తీవాసులు, బీఆర్ఎస్ నాయకులతో కలిసి శుక్రవారం సీసీ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తలసాని మాట్లాడుతూ కుమ్మరి బస్తీలో స్థానికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు శాయశక్తులా కృషి చేస్తానన్నారు. రోడ్డు నిర్మాణాలను సకాలంలో పూర్తి చేయాలని, ఎక్కడా నాణ్యతా ప్రమాణాలు లోపించకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రేణుకానగర్ కాలనీలో జనావాసాల మధ్య గ్యాస్ సిలెండర్ల గోదాం వల్ల ప్రమాదం పొంచి ఉందంటూ స్థానికులు ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. ఈ విషయాన్ని జీహెచ్ఎంసీ కమిషనర్‌కు లేఖ రాశానని, స్థానికుల విజ్ఞప్తి మేరకు క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని తెలిపారు. ఈ కార్యక్రమలో జీహెచ్ఎంసీ ఈఈ వెంకటేశ్వర్లు, డీఈ వాసుదేవరెడ్డి, జలమండలి జీఎం హరిశంకర్, స్ట్రీట్‌లైట్స్ విభాగం డీఈ కిరణ్మయి, బీఆర్ఎస్ డివిజన్ ప్రధాన కార్యదర్శి సంతోష్‌కుమార్, బీఆర్ఎస్ నాయకులు నిమ్మ నరేందర్‌రెడ్డి, దాడి ప్రవీణ్‌రెడ్డి, గుడిగె శ్రీనివాస్‌యాదవ్, అశోక్‌యాదవ్, కూతురు నర్సింహ, సుమిత్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

బీఈడీ పరీక్ష ఫీజు స్వీకరణ

ఉస్మానియా యూనివర్సిటీ, జనవరి 31: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని బీఈడీ పరీక్ష ఫీజును స్వీకరించనున్నట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. బీఈడీ మొదటి సెమిస్టర్ రెగ్యులర్ పరీక్ష ఫీజును ఈనెల 21వ తేదీలోగా సంబంధిత కళాశాలల్లో చెల్లించాలని చెప్పారు. రూ.200 అపరాధ రుసుముతో 22వ తేదీ వరకు చెల్లించవచ్చన్నారు. ఈ పరీక్షలను వచ్చే నెలలోనే నిర్వహించనున్నట్లు తెలిపారు. పరీక్ష తేదీల పూర్తి వివరాలను త్వరలోనే వెల్లడిస్తామన్నారు. ఇతర వివరాలకు ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.inలో చూడొచ్చని తెలిపారు.

ఐదేళ్ల ఎంబీఏ పరీక్ష తేదీల ఖరారు

ఉస్మానియా యూనివర్సిటీ, జనవరి 31: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని బీబీఏ/ఎంబీఏ ఐదేళ్ల ఇంటిగ్రేటెడ్ కోర్సు పరీక్ష తేదీలను ఖరారు చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కోర్సు మొదటి, మూడు, అయిదు, ఏడు, తొమ్మిదో సెమిస్టర్ రెగ్యులర్ పరీక్షలను ఈనెల 14వ తేదీ నుంచి నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. పరీక్ష తేదీల పూర్తి వివరాలను ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.inలో చూసుకోవచ్చని సూచించారు.

పీజీ వన్‌టైం చాన్స్ పరీక్ష తేదీల ఖరారు

ఉస్మానియా యూనివర్సిటీ, జనవరి 31: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని పీజీ కోర్సుల వన్‌టైం చాన్స్ పరీక్ష తేదీలను ఖరారు చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎంఏ, ఎంకామ్, ఎంఎస్‌డబ్ల్యూ, ఎంసీజే, ఎంలిబ్ఎస్సీ కోర్సుల అన్ని సెమిస్టర్ వన్‌టైం చాన్స్ పరీక్షలను ఈనెల 5వ తేదీ నుంచి నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. పరీక్ష తేదీల పూర్తి వివరాలను ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.inలో చూసుకోవచ్చని సూచించారు.

ఎస్సీ వర్గీకరణ పోరాటానికి మద్దతు

ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్‌ను కలిసిన ఎమ్మార్పీస్ జేఏసీ నాయకులు

బేగంపేట్, జనవరి 31: ఎస్సీ వర్గీకరణ అమలు కోసం చేపట్టే పోరాటానికి తన మద్దతు ఉంటుందని సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ ప్రకటించారు. శుక్రవారం వెస్ట్ మారేడ్‌పల్లిలోని తన కార్యాలయంలో ఎమ్మార్పీఎస్ జేఏసీ నాయకులు ఎమ్మెల్యేను కలిసి వర్గీకరణ కోసం ఫిబ్రవరి 7న మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో ఎల్బీ స్టేడియం నుంచి నిర్వహించే వేల గొంతుకలు లక్ష డప్పులు కార్యక్రమానికి మద్దతు తెలపాలని కోరగా, తన మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా కార్యక్రమ కరపత్రాన్ని ఆయనకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మ్మార్పీఎస్ జేఏసీ నాయకులు ఏసూరి మహేశ్, కృష్ణ, మల్లేశ్, మహేందర్, దేశపాక శ్రీనివాస్, జ్ఞానీ, అశోక్ పాల్గొన్నారు.

వయోపరిమితి పెంపు నిర్ణయం హర్షణీయం

తెలంగాణ ఆల్ యూనివర్సిటీస్ టీచర్స్ అసోసియేషన్

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న తౌటా అధ్యక్షుడు ప్రొఫెసర్ జి.మల్లేశం

ఉస్మానియా యూనివర్సిటీ, జనవరి 31: రాష్ట్రంలోని అన్ని వర్సిటీల్లో పనిచేస్తున్న ప్రొఫెసర్ల పదవీ విరమణ వయోపరిమితిని పెంపు నిర్ణయం పట్ల తెలంగాణ ఆల్ యూనివర్సిటీస్ టీచర్స్ అసోసియేషన్ (తౌటా) రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ జి.మల్లేశం హర్షం వ్యక్తం చేశారు. ఓయూలో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వయోపరిమితి పెంపుతో పరిశోధనలు మెరుగుపడతాయని అన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంలోనూ ఈ నిర్ణయం కీలకంగా మారుతుందని చెప్పారు. వర్సిటీల్లో ఖాళీగా ఉన్న టీచింగ్, నాన్‌టీచింగ్ ఉద్యోగాలను భర్తీ చేసేందుకు నోటిఫికేషన్లు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. దాదాపు 75 శాతం పోస్టులు ఖాళీగానే ఉన్నాయని గుర్తు చేశారు. వర్సిటీల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అధ్యాపకులకు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇంజినీరింగ్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ మంగు, డాక్టర్ చలమల్ల వెంకటేశ్వర్లు, ప్రొఫెసర్లు సీహెచ్ శ్రీనివాస్, సరస్వతమ్మ, నరసింహులు, వెంకటేశ్వర్లు, షరీపుద్దీన్, రమణారావు, సతీశ్‌కుమార్, విద్యాసాగర్, సరితారాజేందర్, సంకే నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

గద్దర్‌కు భారతరత్న ప్రకటించాలి

బీసీ ఆజాదీ ఫెడరేషన్ నాయకుల డిమాండ్

ఆర్ట్స్ కళాశాల ప్రాంగణంలో గద్దర్ చిత్రపటానికి నివాళులర్పించిన అనంతరం నినదిస్తున్న బీసీ ఆజాదీ ఫెడరేషన్ నాయకులు

ఉస్మానియా యూనివర్సిటీ, జనవరి 31: గద్దర్‌కు తక్షణమే భారతరత్న ప్రకటించాలని బీసీ ఆజాదీ ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు జక్కని సంజయ్‌కుమార్ డిమాండ్ చేశారు. తన జీవితకాలమంతా పేదల చైతన్యం కోసం నిస్వార్థంగా పనిచేసిన గద్దరన్నకు తగినవిధంగా గౌరవించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. గద్దర్ జయంతి సందర్భంగా ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల ఆవరణలో శుక్రవారం నివాళులర్పించారు. ఈ సందర్భంగా సంజయ్‌కుమార్ మాట్లాడుతూ పేదప్రజల చైతన్యం, హక్కుల సాధన కోసం పరితపించిన సంఘ సంస్కర్త గద్దర్ అని కొనియాడారు. గద్దర్‌ను అవమానించిన కేంద్ర మంత్రి బండి సంజయ్ తక్షణమే బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. గద్దర్‌ను అవమానించిన బీజేపీ మెడలు వంచి ఆయనకు భారతరత్న సాధిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఫెడరేషన్ నాయకులు భాస్కర్, మధుసూదన్‌రాజు, సాగర్, లక్ష్మణ్‌రావు, మనోహర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

గౌడ వృత్తిదారుల సమస్యలు పరిష్కరించాలి

చిక్కడపల్లి, జనవరి 31: గౌడ వృత్తిదారుల సమస్యలు పరిష్కరించాలని గౌడ హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు యెలికట్టె విజయ్‌కుమార్‌గౌడ్ అన్నారు. శుక్రవారం ఆయన ఆధ్వర్యంలో ఎక్సైజ్ శాఖ కమిషనర్ కేబీకే శాస్త్రిని కలిసి వృత్తిదారుల సమస్యలు పరిష్కరించాలని వినతిపత్రం ఇచ్చారు. వారు మాట్లాడుతూ రాష్ట్రంలోని 2లక్షల 25వేల మంది గౌడ వృత్తిదారుల సంఖ్య ఉండగా అందరికీ గుర్తింపు కార్డు లేక పోవడం వల్ల ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలు అమలు కావడం లేదన్నారు. ప్రమాదంలో మరణించిన, అంగవైకల్యం పొందిన కుటుంబాలకు చెల్లించాల్సిన రూ.8 కోట్ల పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని విడుదల చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు చంద్రం దుర్గాగౌడ్, ఆంజనేయులుగౌడ్, బిక్కు బుచ్చయ్యగౌడ్, సోమన్నగౌడ్, అశోక్‌గౌడ్, వీరన్నగౌడ్, ఎర్రోళ్ల ఆంజనేయులుగౌడ్, నర్సింహాగౌడ్, మహేశ్‌గౌడ్ పాల్గొన్నారు.

ఎక్సైజ్ శాఖ కమిషనర్ కేబీకే శాస్త్రికి వినతిపత్రం అందజేస్తున్న యెలికట్టె విజయ్‌కుమార్‌గౌడ్, తదితరులు

సామాజిక బాధ్యతల్లో అనేక కార్యక్రమాలు చేపడుతూ స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని సత్వేన్ సంస్థ నిలుస్తుందని సీఈవో వడ్ల మూడి అన్నారు. బేగంపేట్

లోని సంస్థలో 25 ఏండ్ల సంబురాలు శుక్రవారం నిర్వహించారు. సీఎస్ఆర్ కింద రక్తదాన శిబిరాలు, అనాథ శరణాలయాల అవసరాలను తీర్చడం, డెఫ్ పాఠశాలలకు చేయూతనివ్వడం చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సంస్థ ఉద్యోగులు శ్రీనివాస్, వెంకట్, మోహన్‌దాసు, సురేశ్, కృష్ణకుమార్ పాల్గొన్నారు.

– బేగంపేట్, జనవరి 31:

బోయిన్‌పల్లిలో సమస్యలు పరిష్కరించండి

బోర్డు నీఈఓకు వినతిపత్రం అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకుడు టింకుగౌడ్, తదితరులు

బొల్లారం, జనవరి 31: బోయిన్‌పల్లిలోని పలు కాలనీ, బస్తీల్లో డ్రైనేజీ సమస్యతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని బోయిన్‌పల్లి బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు టింకుగౌడ్ పేర్కొన్నారు. సమస్యలు పరిష్కరించేందుకు కంటోన్మెంట్ బోర్డు అధికారులు కృషి చేయాలని శుక్రవారం బోర్డు సీఈఓ మధుకర్‌నాయక్‌కు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బోయిన్‌పల్లిలోని పలు బస్తీ, కాలనీవాసులు డ్రైనేజీ, తాగునీటి సమస్యతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బోయిన్‌పల్లిలో నిబంధనలకు విరుద్ధంగా కొనసాగుతున్న దవాఖానలను వైద్యారోగ్యశాఖ అధికారులు తనిఖీలు చేపట్టి చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో అజయ్‌యాదవ్, సులేమాన్, శ్రీనివాస్‌గౌడ్, శ్రీకాంత్‌రెడ్డి, చిన్నా పాల్గొన్నారు.

‘కాంగ్రెస్ పాలనలో ప్రజలు విసిగెత్తి పోయారు’

చిక్కడపల్లి, జనవరి 31: ఏడాది కాంగ్రెస్ పాలనలో ప్రజలు విసిగెత్తి పోయారని ముషీరాబాద్ నియోజకవర్గంలోని గాంధీనగర్, భోలక్‌పూర్, రాంనగర్, కవాడిగూడ, ముషీరాబాద్, అడిక్‌మెంట్ డివిజన్ల అధ్యక్షులు రాకేశ్‌కుమార్ వై.శ్రీనివాస్, శంకర్ ముదిరాజ్, శ్యామ్‌యాదవ్, శ్రీధర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి ఆకాంక్షించారు. ప్రజలందరూ సంతోషంగా ఉన్న గత కేసీఆర్ పాలన రావాలని శుక్రవారం కుంభమేళాలో పుణ్యస్నానాలు ఆచరించారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందించిన కేసీఆర్, ప్రతినిత్యం ముషీరాబాద్ నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉండి అందరికీ సేవలందిస్తున్న ఎమ్మెల్యే ముఠా గోపాల్‌కు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని కోరుకున్నట్లు తెలిపారు. ప్రజల కోరిక మేరుకు రాష్ట్రంలో తిరిగి కేసీఆర్ పాలన వస్తుందని ఆకాంక్షించారు.

రాజ్యాంగ పరిరక్షణ కోసం ఉద్యమించాలి

సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర అధ్యక్షుడు దండి వెంకట్

చిక్కడపల్లి, జనవరి 31: రాజ్యాంగ పరిరక్షణ కోసం ఉద్యమించాలని బహుజన లెఫ్ట్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు దండి వెంకట్ అన్నారు. ఆ పార్టీ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ బి.కృష్ణస్వామి 4వ వర్ధంతి సభను నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకట్ మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాట వారసత్వాన్ని ధ్వంసం చేసి, చరిత్రను వక్రీకరించి తెలంగాణలో అధికారంలోకి రావడానికి బీజేపీ చేస్తున్న విద్వేష మతోన్మాద రాజకీయాలను తెలంగాణ ప్రజలు ఓడించాలని పిలుపునిచ్చారు. విశ్రాంత జస్టిస్ చంద్రకుమార్ మాట్లాడుతూ తెలంగాణలో 97శాతం ఉన్న బహుజనులు రాజ్యాధికారంలోకి రాకుండా బీజేపీ మనుధర్మ మతోన్మాద రాజకీయాలకు వ్యతిరేకంగా ఉద్యమించాలని అన్నారు. బీఎల్ఎఫ్ చైర్మన్ నల్లా సూర్యప్రకాశ్, ఎంసీపీఐ(యూ) కార్యదర్శి గాదగోని రవి, బహుజన కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి కె.పర్వతాలు, మాల్యాద్రి, నూనె వెంకట స్వామి, సిద్ధిరాములు, సబ్బినిలత, శ్రీశైలం పాల్గొన్నారు.

నిర్ణత కాలంలో పనులు పూర్తి చేయాలి

చిక్కడపల్లి, జనవరి 31: అభివృద్ధి పనులు నిర్ణీత కాలంలో పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని గాంధీనగర్ డివిజన్ కార్పొరేటర్ ఎ.పావని అన్నారు. డివిజన్‌లోని జగదాంబ నర్సింగ్ హోమ్ లైన్‌లో నూతనంగా వేస్తున్న రోడ్డు పనులను శుక్రవారం కార్పొరేటర్, జీహెచ్ఎంసీ డీఈ గీత, ఏఈ సలాంతో కలిసి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రోడ్డు పనులు వేగవంతగా పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని సూచించారు. కార్యక్రమంలో ఎ.వినయ్‌కుమార్, నవీన్‌కుమార్, నరసింహ, ఉమేశ్, సత్తిరెడ్డి, శ్రీనివాస్, యాదగిరి, సాయి, భరత్, ప్రశాంత్, సత్తి, నీరజ్, రాణి పాల్గొన్నారు.

25న మాల విద్యార్థి యువగర్జనను విజయవంతం చేయండి

ఉస్మానియా యూనివర్సిటీ, జనవరి 31: ఈనెల 25న ఓయూలో నిర్వహించబోయే మాల విద్యార్థి, యువగర్జనను విజయవంతం చేయాలని తెలంగాణ మాల స్టూడెంట్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు చినేని వెంకట్ పిలుపునిచ్చారు. రాజ్యాంగ వ్యతిరేక నిర్ణయాలను ప్రతిఒక్కరూ ఖండించాలని కోరారు. ఐక్య పోరాటాల ద్వారానే దళితులు హక్కులను సాధించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా అందరూ సంఘటితం కావాలని అన్నారు. దీనికోసం ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల ఆవరణలో ఈనెల 25న మాల విద్యార్థి, యువగర్జన సభను నిర్వహించనున్నట్లు చెప్పారు. సభకు మాల విద్యార్థులు, యువకులు పెద్ద ఎత్తున తరలిరావాలని సూచించారు.

బాక్సింగ్‌లో గోల్డ్ మెడల్

బాక్సింగ్‌లో గోల్డ్ మెడల్ సాధించిన అన్నదమ్ములు ప్రశాంత్, ప్రభు

చిక్కడపల్లి, జనవరి 31: తెలంగాణ రాష్ట్ర పోలీస్ గేమ్స్ స్పోర్ట్స్ మీట్-2025 బాక్సింగ్‌లో గాంధీనగర్‌కు చెందిన అన్నదమ్ములు పి.ప్రశాంత్, పి.ప్రభు గోల్డ్ మెడల్స్ సాధించారు. గతంలో రాష్ట్రస్థాయిలో అనేక పథకాలు సైతం సాధించారు. ఈ సందర్భంగా శుక్రవారం వారు మాట్లాడుతూ కానిస్టేబుల్స్‌గా పనిచేస్తున్న తమను కోచ్, పోలీస్ అధికారులు ఎంతగానో ప్రోత్సహించారని అన్నారు. అదేవిధంగా తల్లిదండ్రులకు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు.

ఆక్రమణల తొలగింపు

ముషీరాబాద్, జనవరి 31: అడిక్‌మెట్ డివిజన్ పద్మకాలనీలో ఫూట్‌పాత్ ఆక్రమణలు జీహెచ్ఎంసీ సర్కిల్-15 టౌన్‌ప్లానింగ్ అధికారులు శుక్రవారం కూల్చివేశారు. పద్మ కాలనీలో రోడ్డుకు ఇరువైపులా కూరగాయల దుకాణాలు ఏర్పాటు చేసి ట్రాఫిక్ అంతరాయం కలిగిస్తుండటంతో కూల్చివేతలు చేపట్టారు. ఫూట్‌పాత్‌ను ఆక్రమించి షాపులు, షెడ్లను ఏర్పాటు చేయడంతో భారీ పోలీసు బందోబస్తు మధ్య కూల్చివేతలు చేపట్టారు. దాదాపు 20 షాపులు నేలమట్టం చేసిన అధికారులు, ఆక్రమలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జీహెచ్ఎంసీ సర్కిల్-15 టౌన్‌ప్లానింగ్ ఏసీపీ దేవేందర్ టౌన్‌ప్లానింగ్ పాల్గొన్నారు.

కార్మిక వెల్ఫేర్ బోర్డు ద్వారా పథకాలు అమలు చేయాలి

కార్మికులతో మాట్లాడుతున్న కార్మిక శాఖ అదనపు కమిషనర్ డాక్టర్ ఈ.గంగాధర్

చిక్కడపల్లి, జనవరి 31: భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ పథకాలు వెల్ఫేర్ బోర్డు ద్వారా మాత్రమే ప్రభుత్వం అమలు చేయాలని భవన నిర్మాణ రంగాల కార్మికుల సంఘం అధ్యక్షుడు దరిపల్లి చంద్రం డిమాండ్ చేశారు. కార్మికుల సమస్యలు పరిష్కరించాలని శుక్రవారం కార్మిక సంఘం ఆధ్వర్యంలో కార్మిక శాఖ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం కార్మిక శాఖ అదనపు కమిషనర్ డాక్టర్ ఈ.గంగాధర్‌కు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు దరిపల్లి చంద్రం మాట్లాడుతూ వెల్ఫేర్ బోర్డుకు భవన నిర్మాణ కార్మికుడినే చైర్మన్‌గా నియమించాలని ఆయన డిమాండ్ చేశారు. భవన నిర్మాణ రంగాల కార్మిక సంక్షేమ పథకాలు అమలులో అవినీతి జరుగుతుందనే నెపంతో ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు కట్టబెట్టేందుకు చూస్తున్నారని మండిపడ్డారు. కార్మిక శాఖకు ప్రత్యేక మంత్రిని వెంటనే నియమించాలని, కార్మికులు 55 ఏండ్లకు పెన్షన్ సౌకర్యం కల్పించాలన్నారు. ప్రభుత్వం హామీ ఇచ్చిన మేరకు ప్రమాదవశాత్తు మరణించిన వారికి రూ.10లక్షల బీమా సౌకర్యం కల్పించాలని అన్నారు. కార్యక్రమంలో సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ చెలిమెల రాములు, ప్రధాన కార్యదర్శి గిన్నారపు మహేందర్, నాయకులు పానుగంటి కాళేబు, గంగాధర్, దశరథం, కొమురయ్య, ఎల్లయ్య, నల్లస్వామి, కృష్ణ పాల్గొన్నారు.

ప్రజా గాయకుడు గద్దర్‌కు నివాళి

గద్దర్ జయంతిలో పాల్గొన్న కార్పొరేటర్ హేమలత, దళిత నాయకులు

బన్సీలాల్‌పేట్, జనవరి 31: తన ఆట, పాటలతో ప్రజల హృదయాలను గెలుచుకున్న గొప్ప కళాకారుడు గద్దర్ అని బన్సీలాల్‌పేట్ కార్పొరేటర్ కె.హేమలత అన్నారు. చాచానెహ్రూనగర్‌లోని అంబేద్కర్, జగ్జీవన్‌రాం విగ్రహాల వద్ద శుక్రవారం గద్దర్ జయంతి ఉత్సవాలు నిర్వహించారు. శ్రీగోపాల్‌దాస్ భజన మండలి ఆధ్వర్యంలో గాయకుడు రమేశ్, మురళి, డోలక్ విజయ్, ఎస్సీఆర్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు డి.సుదర్శన్‌బాబు హాజరై నివాళిలర్పించారు. ప్రజా గాయకుడైన గద్దర్ దేశం గర్వించదగిన కళాకారుల్లో ఒకరని, అణగారిన వర్గాలకు న్యాయం అందించడానికి ఆయన పోరాడారని వారు అన్నారు. బీఆర్ఎస్ నాయకుడు విజయ్‌శంకర్, ఎమ్మార్పీఎస్ నాయకుడు ప్రభాకర్, ఎస్సీఆర్పీఎస్ నాయకులు కేఎం కృష్ణ, అశోక్, మహేందర్, బి.కృష్ణ, అక్షయ్, విజయ్‌పాల్, దినేశ్ పాల్గొన్నారు.

ఆకట్టుకున్న సంగీత సాహిత్య నృత్య సమ్మేళనం

ముషీరాబాద్, జనవరి 31: ప్రగతి మహిళా సామాజిక, సాహిత్య, సాంస్కృతిక సంస్థ-తెలంగాణ వికలాంగుల హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో శుక్రవారం చిక్కడపల్లి త్యాగరాయ గానసభలో నిర్వహించిన సంగీత సాహిత్య నృత్య సమ్మేళనం పలువురి ఆకట్టుకుంది. ప్రముఖ పాత్రికేయుడు డాక్టర్ శంకర నారాయణ ముఖ్యఅతిథిగా పాల్గొని గాంధీజీ పై రూపొందించిన బ్రోచర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంస్థ అధ్యక్షురాలు సుధారాణి, సమితి అధ్యక్షుడు గుత్తికొండ కిరణ్‌కుమార్, ప్రముఖ కవి కొండా రవీందర్, పి.అంజనీకుమారి, గంటా మనోహర్‌రెడ్డి, విశ్వేశ్వరరావు, శ్రీలత, ఎం శ్రీనివాసులు, వెంకటేశ్, శివకృష్ణ, ఉమా మహేశ్వరి, భువనరాధ, నాగశివరాం తదితరులు పాల్గొన్నారు.

జెట్ స్కాలర్‌షిప్ దరఖాస్తుకు గడువు పెంపు

చిక్కడపల్లి, జనవరి 31: ఫిబ్రవరిలో జరగబోయే జెట్ శాట్-2025 ఏప్రిల్‌లో నిర్వహించనున్నారు. 10వ తరగతి విద్యార్థులకు ఇతర ప్రవేశ పరీక్షలు ఉన్నందున ఈ నిర్ణయం తీసుకున్నట్లు సంస్థ ప్రాజెక్ట్ కో-ఆర్డినేటర్ అరుణ్‌కుమార్ తెలిపారు. ఈ పరీక్ష ద్వారా 100 మంది విద్యార్థులకు, అత్యుత్తమ ఐఐటీ/నీట్ కోచింగ్‌తో పాటు నెలకు రూ.500 ఇవ్వనున్నట్లు తెలిపారు. స్కాలర్‌షిప్ దరకాస్తులకు గడవు ఫిబ్రవరి 20 వరకు పొడగించారని తెలిపారు. ఆసక్తిగల 10వ తరగతి విద్యార్థులు 73372 85228కు వాట్సాప్‌లో మేసేజ్ పంపవచ్చుఅని తెలిపారు.

నేడు ఎమ్మార్పీఎస్ సన్నాహక సభ

బన్సీలాల్‌పేట్, జనవరి 31: ఎస్సీ వర్గీకరణ వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్ చేపట్టిన ‘వేల గొంతులు-లక్ష డప్పులు’ సభ విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు నరేంద్రబాబు మాదిగ, హైదరాబాద్ జిల్లా ఇన్‌చార్జి భిక్షపతి మాదిగ అన్నారు. ఇందు కోసం నేడు బన్సీలాల్‌పేట్‌లోని మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్‌లో జిల్లా సన్నాహక సమావేశం నిర్వహిస్తున్నామని వారు తెలిపారు. ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ ముఖ్యఅతిథిగా హాజరవుతారని తెలిపారు.

ఈఎస్ఐని సొసైటీగా మార్చొద్దు

బన్సీలాల్‌పేట్, జనవరి 31: బీమా వైద్య సేవల శాఖను మూసివేసి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కుట్ర పూరితంగా ఈఎస్ఐ సొసైటీ ఏర్పాటు చేసే ప్రయత్నాలను తాము వ్యతిరేకిస్తున్నామని టీఎన్‌జీఓ బీమా వైద్య సేవల శాఖ (ఈఎస్ఐ) ఉద్యోగులు అన్నారు. నాలుగో రోజు శుక్రవారం డైరెక్టరేట్ కార్యాలయం వద్ద భోజన విరామ సమయంలో ఉద్యోగులు నల్ల బ్యాజ్జీలను ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా టీఎన్‌జీఓ డైరెక్టరేట్ యూనిట్ నాయకులు మాట్లాడుతూ ఈఎస్ఐ దవాఖానలు, డిస్పెన్సరీల ద్వారా 20 లక్షల మంది కార్మికులకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్న బీమా వైద్య సేవల శాఖను యథావిధిగా కొనసాగించాలని అన్నారు.

నేడు లష్కర్‌లో విద్యుత్ ఉండని ప్రాంతాలు

బేగంపేట్, జనవరి 31: విద్యుత్ లైన్లలో తలెత్తిన సాంకేతిక లోపాలు, ట్రిమ్మింగ్ వల్ల మోండా మార్కెట్ సబ్‌స్టేషన్ పరిధిలో నేడు (శనివారం) విద్యుత్ అంతరాయం ఉంటుందని ప్యారడైజ్ విద్యుత్ శాఖ ఏడీఈ అధికారులు తెలిపారు. కిమ్స్, పాటిగడ్డ, జెమ్స్‌స్టీట్, మోండా మార్కెట్ సబ్‌స్టేషన్ పరిధిలోని మని అంజయ్య ఫీడర్ పరిధిలో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, మై ఫియర్ ఫీడర్ పరిధిలో ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు, మోండామార్కెట్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 2 గంటల నుంచి 3 వరకు, కిమ్స్ రోడ్డు ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5